సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,23 అక్టోబర్ 2024 8 పేజీలు

## జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్లకు మంత్రి పార్థ సారధి స్వాగతం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఏలూరు విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాలు, జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రికొలుసుపార్థసారథి మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ఏలూరు జిల్లాను వ్యవసాయ, పారిశ్రామిక రంగాలతో పాటుఅన్ని రంగాలలో అభివృద్ధి దిశలో పయనింప చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషిచేద్దామన్నారు.పోలవరం ప్రాజెక్ట్, కొల్లేరు ప్రాంతం ముంపు సమస్య, తదితర అంశాలను ఇంచార్జి మంత్రి దృష్టికి మంత్రి కొలుసు పార్థసారథి తీసుకువెళ్లారు. అందరి సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళదామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య ,పత్సమట్ల ధర్మరాజు,సొంగారోషన్‌కుమార్, చిర్రిబాలరాజు, మద్దిపాటి వెంకటరాజు,జిల్లాజాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, ప్రభృతులు ఉన్నారు.

# జిల్లా అభివృద్ధికి ఐక్యంగా కృషి

అర్హత కలిగిన వారికే సంక్షేమ ఫలాలు .. ప్రతీ కౌలు రైతుకీ సాగు రుణాలు అందించాలి
దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు
నేర రహిత జిల్లాగా ఏలూరు జిల్లా -అధికారులకు జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశం





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో అర్హులైన ప్రతీ కౌలు రైతుకి రుణ అర్హత కార్డులు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లాలో అమలు జరుగుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును రాష్ట్ర గృహ నిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,జెసి పి.ధాత్రిరెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యే లతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలో 18 వేల300 మంది కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు అందించామని తెలియజేయగా,ఈవిషయంపైమంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ, రాష్ట్రంలో90శాతానికి పైగా కౌలు రైతులే సాగుచేస్తున్నారని, ఆరుగాలంశ్రమించి ఆహారధాన్యాలు పండిస్తున్నారన్నారు .సాగు చేసేందుకు బ్యాంకుల నుండి రుణాలు రాక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటను పూర్తిగా కోల్పోయి, భీమా సొమ్ము అందక ఆత్మహత్యలు చేస్తుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతు చట్టంలో మార్పుతీసుకువస్తుందన్నారు. రానున్న ఖరీఫ్ నుండి భూ యాజమాన్య హక్కులకు భంగం కలగకుండా కౌలు రైతుల సంక్షేమానికి కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నామన్నారు. కొంతమంది కౌలు రైతులకే రుణ అర్హత కార్డులు అందించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకోకుండా, అర్హులైన ఎంతమంది కౌలురైతులుఉంటే అందరికీ రుణఅర్హతకార్డులు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో నిజంగా సాగుచేసే కౌలురైతులకు గుర్తింపు కార్డులు

- తరువాయి 2లో..

## నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల



**భీమవరం,మేజర్‌న్యూస్ :** నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి షెడ్యూల్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు సోమవారం షెడ్యూల్‌ను ప్రకటించి, గెజిట్ నోటిఫికేషన్ ప్రచురణ పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ఈనెల 21తో ప్రారంభమై నవంబర్ 29 తో ముగుస్తుంది అన్నారు. దీనిలో భాగంగా ఆయా మండలాలకు తహసీల్దార్లను, జల వనరుల శాఖ ఏఈలను ఆథరైజ్డ్ అధికారులుగా నియమించడం జరిగింద న్నారు.ఆయకట్లలో సర్వే నంబర్ల వారీగా ఓటర్ల జాబి తాలను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 112 నీటి వినియోగదారుల సంఘాలకు నోటిఫికేషన్ విడుదల చేయగా, వీటిలో మేజర్ ఇరిగేషన్ పరిధిలో 98, మైనర్ ఇరిగేషన్ పరిధిలో 14 సంఘాలు ఉన్నాయని తెలిపారు. ఈ నెల 22 నుండి 31 వరకు జలవనరులశాఖ అధీకృత అధికారి ద్వారా ప్రాదేశిక నియోజక వర్గాల వారిగా జాబితా సిద్ధంచెసి,

- తరువాయి 2లో..

## 356 నీటి సంఘాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో 356 నీటి వినియోగ దారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించుటకు గానూ 40 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ కమీషనర్, (కమాండ్ ఏరియా డెవలప్మెంట్ ఆథారిటీ) విజయవాడవారు జారీచేసియున్నా రు. ఈ సందర్భముగా, ఏలూరు జిల్లా కలెక్టర్ కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఏలూరు జిల్లాలోని 356 నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్-1 ను 21 అనగా సోమవారం విడుదల చేసి ఏలూరు జిల్లా రాజపత్రం అసాధారణ అనుబంధంనెం.59 ద్వారా కూడా ప్రచురణ చేయడమైనది. ఈ ప్రక్రియ విషయమై ఓటర్ జాబితా సిద్ధం చేయుటకు గానూ ప్రతి మండలానికి నీటి వినియోగ దారుల సంఘం పరిధిలో సంబంధిత తహశీల్దారును ఆథరైజ్డ్ అధికారిగానూ, ఆయకట్టు వివరములు సరిచూచుటకు గానూ సంబంధిత నీటి పారుదల శాఖ తరపున అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్

- తరువాయి 2లో..

## మంత్రి నాదెండ్లకు జనసేన నేతల అపూర్వ స్వాగతం







**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రిగా మొదటి సారి ఏలూరు పర్యటనకు వచ్చిన జనసేన పార్టీ పీఏసీ చైర్మెన్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనో నాదెండ్ల మనోహర్ మంగళవారం ఏలూరులో పర్యటించారు.ఏలూరుజిల్లా పర్యటనలో భాగంగా ముందుగా సోమవారం మధ్యాహ్నం చిన్న వెంకన్న సేవలో ఆయన పాల్గొన్నారు. రాత్రి అతిథి గృహంలో బసచేశారు. మంగళవారం ఏలూరులో జరుగబోయే సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఏలూరు ఇన్చార్జిరెడ్డి అప్పలనాయుడు ఇతర జనసైనికులతో ఘన స్వాగతం పలికారు. ఆశ్రం హాస్పిటల్ వద్దకు వచ్చిన నాదెండ్ల మనోహర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.. అనంతరం అక్కడి నుండి భారీ జనసైన్యంతో బైక్ ర్యాలీని నిర్వహించారు.పాత బస్టాండ్ సర్కిల్ వద్ద, ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద క్రేన్ల సహాయంతో రెడ్డి అప్పల నాయుడు భారీ గజమాలలతో మంత్రికి స్వాగతం పలికారు. దారి పొడవున పూలు జల్లుతూ జనసైనికులు తమ అభిమానాన్ని చాటు కున్నారు. రెడ్డి అప్పలనాయుడు ఆహ్వానం మేరకు స్థానిక పవర్ పేటలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ సందర్శించారు.పార్టీ కార్యాలయానికి వచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వీర మహిళలు గుమ్మడికాయతో దిష్టి తీశారు. నుదుటిన తిలకం దిద్ది హారతులు ఇచ్చి దిష్టి తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రైతు సమాఖ్య కార్యక్రమంలో పాల్గొని మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏలూరులో పర్యటనకు వచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులకు,జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు,వీర మహిళలకు

- తరువాయి 2లో..

# సైబర్‌లోన్ యాప్స్‌పై విద్యార్థులకు అవగాహన



**ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్:** శ్రీ శ్రీనివాస జూనియర్,డిగ్రీ కళాశాలలో ద్వారకాతిరుమల 2 జిఎంఎస్ కె లక్ష్మీ సుజనా విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్స్,సైబర్ ఫ్రాడ్ లోన్ యాప్స్ గురించి అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరిగి పోతున్నాయి. సైబర్ నేరాల్లో హ్యాకింగ్ నెట్లో అశ్లీల చిత్రాలు ప్రచురణలు, డేటా దొంగిలించడం, చూడడం, ఈ మెయిల్స్ తో బెదిరించడం,వంటివి ప్రస్తుతం ఉన్న అతిపెద్ద సమస్య. సైబర్ స్టాకింగ్ అనగా నేరస్థుడు తరచూ బులిటిన్లో చెడు మెసేజ్లుపోస్ట్ చేయడం, చాట్ రూమ్ లోనికి ప్రవేశించడం, బాధించడం,ఈమెయిల్స్‌ద్వారా బెదిరించడం,సైబర్ అస్లీలత, కంప్యూటర్ ఉపయోగించి ఉత్పత్తి చేయబడిన అశ్లీల పత్రికలు చిత్రాలు, ఫోటోలు ,ప్రసారం చేయడం ,డౌన్లోడ్ చేసుకోవడం, మార్ఫింగ్ ఏమాత్రం సంబంధంలేని వినియోగదారుడు అసలు చిత్రాన్ని ముఖ్యంగా మహిళల చిత్రాన్ని డౌన్లోడ్ చేసి దాన్ని అశ్లీలంగా లేదా పరువు నష్టం కలిగించే లాగా మార్పులు చేసి తిరిగి వివిధ వెబ్ సైట్లలో పోస్ట్ చేయడం,అప్లోడ్ చేయడం. ఈమెయిల్ స్పూఫింగ్,ఈమెయిల్ మూలాన్ని తప్పుగా చూపించడం గురించి వివరించారు. ఆన్లైన్ ఫ్రాడ్ లోన్ యాప్స్ గురించి వివరిస్తూ ఆన్లైన్లో లోన్ తీసుకున్న వారి నుండి ఫ్రాడ్ లోన్ యాప్ వారు చాలా పెద్ద మొత్తంలో వడ్డీకట్టించుకుంటారు. ఒకవేళ లోన్ అమౌంట్ తీసుకున్నవారు సకాలంలో తిరిగి చెల్లించ లేకపోతే భయంకరంగా మానసిక ఒత్తిడికి గురిచేస్తారు. అసలు ఫ్రాడ్ లోన్ యాప్స్ వారు ఆ సర్వర్స్ ఏ దేశం నుండి ఎక్కడ నుండి ఎవరు నడిపిస్తున్నారో తెలుసుకోవడం చాలా కష్టం. చాలామంది ఈ సమస్య నుండి బయటపడలేక ఎలా బయటపడాలో తెలియక మోసపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గూగుల్ ప్లే స్టోర్ నుండి లోన్ యాప్స్‌ని ఇన్స్టాల్ చేసుకోవడం తేలిక. వీటిలో చాలా మటుకు లోన్స్ అన్ని మోసపూరితమైనవే. సరియైనవి మంచివి చాలా తక్కువ ఉన్నాయి. ఒక్కసారి యాప్ ఇన్స్టాల్ చేసిన తరువాత ఎంత అమౌంట్ ఇస్తారనేది వెంటనే చెప్పరు. ఇన్స్టాల్ చేసిన తర్వాత వారు మన ఫోన్ నెంబరు పర్సనల్ ఇన్ఫర్మేషన్‌ను అనగా ఏం వర్క్ చేస్తున్నాము, ఎక్కడ వర్క్ చేస్తున్నాము, జీతం ఎంత,ఆధార్ కార్డు నెంబరు, పాన్ కార్డు నెంబరు, బ్యాంక్ అకౌంట్ నెంబరు,వీటితోపాటుఒక సెల్ఫీ తీసుకుంటారు. లోను తీసుకునే వారి కెమెరా ఆక్సిస్,గ్యాలరీ యాక్సెస్,కాంటాక్ట్ నెంబర్స్ యాక్సెస్, ఇతర యాప్స్ కి పర్మిషన్ తీసుకుంటారు. ఎప్పుడైతే వీటన్నిటికీ పర్మిషన్ ఇచ్చామో మన మొబైల్ ఆపరేటింగ్ మొత్తం లోన్ ఇచ్చిన వారి చేతిలోకి మారిపోతుంది.

ఇవి అన్ని ఇచ్చిన తర్వాత మాత్రమే వాళ్ళు ఇవ్వబోయే అమౌంట్ చూపిస్తారు. కొంతమంది ఆ అమౌంట్ మాకు సరిపోదు కనుక మాకు లోను వద్దు అని అమౌంట్ తీసుకోరు. అయినా కూడా వీరు బ్యాంక్ అకౌంట్ లోకి డబ్బు వేసేస్తారు. వేసినప్పటినుంచి ఒక వారం రోజులకి డబ్బులు తిరిగి కట్టమని రకరకాలుగా బెదిరించడం ఫోన్లు చేయడం చేస్తారు. వీళ్ళు చేసేవన్నీ ఇంటర్నెట్ కాల్స్. కనుక వాటిని బ్లాక్ చేయడం కుదరదు. ఒకవేళ బ్లాక్ చేసిన వేరే నెంబర్ నుండి ఫోన్ చేస్తారు. కొంతమంది వీరి బాధ తట్టుకోలేక వారు అడిగినంత అమౌంట్ తిరిగి కట్టేస్తారు. అయినా కూడా ఫ్రాడ్ లోన్స్ వారు వారి వేధింపులు ఆపరు. వేరే ఫ్రాడ్ లోను వాళ్లు బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు జమ చేస్తూనే ఉంటారు. కొంతమంది డబ్బు చెల్లించమని ముందుగా ఉంటారు. సైబర్ క్రైమ్స్‌లో ముఖ్యమైనవి హ్యాకింగ్ ,సలామి ఎటాక్, మాల్వేర్, సాఫ్ట్వేర్ పైరసీ, ఫిషింగ్ అని చెప్పవచ్చును. దీని బారిన పడిన బాధితులు వెంటనే తమ సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓ గారికి కానీ సైబర్ పోలీస్ స్టేషన్ లో గాని కంప్లైంట్ ఇవ్వాలి. ఇటువంటి నేరాలకు ఎస్పీ,ఆ పై స్థాయి అధికారులు పర్యవేక్షణ అధికారిగా ఉంటారు కోర్టు నందు సాధారణ విచారణ పద్ధతి గానే ఉంటుంది. ఎవరైనా ఈ తరహా నేరాలకు పాల్పడితే వారికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆక్ట్ 2000 ప్రకారం సెక్షన్ 43 సెక్షన్ 65,66,67,70,72,74ప్రకారం2సంవత్సరాలనుండి 3సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారు. అంతేకాకుండా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి ఐక్యంగా కృషి

మొదటిపేజి తరువాయి

అందించి, బ్యాంకుల నుండి రుణాలు అందించడం, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలోపంట నష్టాలకు భీమా పరిహారం అందిస్తామ న్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలలో యాంత్రీకరణ విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా సాగులో ఖర్చు తగ్గడంతో పాటు, సమయం ఆదా, అధికదిగుబడి సాధించవచ్చని, రైతులను ఈ దిశగా ప్రోత్సహిం చాలన్నారు.జిల్లాలో ఆయిల్ పామ్, కోకో పంటలకు అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని, వీటి సాగుకు రైతులకు మరింత ప్రోత్సహించాలన్నారు. రైతాంగం క్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.తెలుగు ప్రజల చిరకాల కోరిక, కల ఐన పోలవరం ప్రాజెక్ట్ ను రానున్న మూడేళ్ళలో పూర్తి చేసేందుకు రాష్ట్రముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆర్అండ్ఆర్ ప్యాకేజి అందించవలసిన కుటుంబాల వివరాలను అందించాలనిసంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఎన్నో అపార వనరులు ఉన్నాయని, వాటిని ఉపయోగించి జిల్లాని పారిశ్రామికంగా కూడా అగ్రస్థానంలో నిలిపాడంతోపాటు, జిల్లానుఅన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుస్థాయిలో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషిచేయాలన్నారు.ఏలూరు నగరానికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, పారిశుధ్యం, త్రాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధి దిశగా, ప్రతీ నియోజకవర్గంలో రానున్న ఐదేళ్లల్లో ఏటా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉచిత ఇసుక ప్రభుత్వ విధానమని స్వంత అవసరాలకు ఉచితంగా నూరు శాతం సరఫరా కావాలని, ఉచిత ఇసుకను వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లాలో గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించడానికి టాస్క్ ఫోర్స్ నిఘాను మరింత పెంచాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతోపాటు, మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులైన వారికే అందాలి: రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పధకాలను అమలు చేస్తున్నదని , వాటిని అర్హులైన వారికే అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చూడాలన్నారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా వివాదాలకు తావులేకుండా అర్హులైన వారినే ఎంపిక చేయాలన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎంతో అనుభవం కలిగిన నేత అని, అటువంటి వ్యక్తి మన జిల్లాకు ఇంచార్జి మంత్రిగా నియమించబడడం సంతోషతగ్గ విషయమన్నారు. ఏలూరు జిల్లాలో మంచి అధికారులతో, మంచి ప్రజాసేవ తపన కలిగిన ప్రజాప్రతినిధులు ఉన్నారని, వారందరి సహకారంతో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ కు అసెంబ్లీ స్పీకర్ గా పనిచేసిన అనుభవం ఎంతో దోహదపడుతుందన్నారు. జిల్లాలో అటవీ ప్రాంత భూములను సమగ్రమైన సర్వే నిర్వహించి సరిహద్దులను నిర్ణయిస్తే, రైతులు, అటవీ శాఖాధికారులకు ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. ఇటీవల వరదలు, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న చెరువులకు మరమ్మత్తులు చేయించాలని, తమ్మిలేరు, బుడమేరు, రామిలేరులలో పూడికతీత, చెత్తను తొలగించాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. రీ సర్వే పూర్తి ఐన 252 గ్రామాలలో నవంబర్, 15వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 58 గ్రామ సభలు పూర్తి అయ్యాయన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి 103 కోట్ల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి పరిపాలనాపరమైన ఆమోదం అందించామని, వీటిని జనవరి, 15 వ తేదీ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

801 పశువుల షెడ్లు నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల అంశాలపై, క్రైమ్ యాక్షన్ ప్లాన్, సైబర్ క్రైమ్, ఐ టి ఆక్ట్ కేసులు, రోడ్డు భద్రతా చర్యలను వివరించారు. జిల్లాలో కొన్ని పోలీస్ స్టేషన్లలో శిధిలావస్థలో ఉన్నాయని, వాటికి మరమ్మత్తులు చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య , పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకటరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డి ఆర్ ఓ డి. పుష్పమణి, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, ఆర్డీఓ లు కె. అద్దయ్య , కె. అచ్యుత్ అంబరీష్, వాణీ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చెవుడు ఉన్నవారికి ఉచితంగా వినికిడి మిషన్లు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు చెవుడు నివారణ కార్యక్రమం క్రింద వినికిడి సమస్య, చెవుడు వున్నవారికి వినికిడి మిషన్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిణి డా.యస్.శర్మిష్ట మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దానికి సంబందించిన వారు సరియైన పత్రాలను సమర్పించి పేరును నమోదు చేసుకోవాలని, ఈ క్రింది పత్రాలను సమర్పించవలసినదిగా ఆమె కోరారు. ఆదార్ కార్డ్ జిరాక్స్,పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు –2, రేషన్ కార్డ్ జిరాక్స్,చెవుడు తనికీ సర్టిఫికేట్,ఈ పత్రాలను డి.ఈ.ఐ.సి, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ ఏలూరు, నందు సమర్పించి మీ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు.

## మంత్రి నాదెండ్లకు జనసేన నేతల అపూర్వ స్వాగతం

మొదటిపేజి తరువాయి

రెడ్డిఅప్పలనాయుడు ధన్యవాదాలుతెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,పోలవరం ఎమ్మెల్యేచిర్రీ బాలరాజు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేబొలిశెట్టి శ్రీనివాస్ ,ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,జెడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ,ప్రసాద్, జనసేనజిల్లా అధ్యక్షులుకొటికలపూడి గోవిందరావు (చినబాబు), రాష్ట్ర కార్యదర్శి దెందులూరు సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి ,జనసేన నాయకులు నారా శేషు,కొఠారు ఆదిశేషు , ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్,మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్,జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘువయ్య చౌదరి వివిధ హోదాల్లో ఉన్న జనసేన, టిడిపి, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## 356 నీటి సంఘాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ

మొదటిపేజి తరువాయి

అధికారిని నియమించుచూ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారు ఉత్తర్వులుజారిచేశారు.ఎన్నికలుకు అనుగుణంగా ఏలూరు జిల్లాలో పూర్తి షెడ్యూల్ జారీచేయడమైనదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటిపేజి తరువాయి

అక్టోబర్ 31న ప్రాదేశిక నియోజకవర్గాలను ప్రకటించడం జరుగుతుందన్నారు.నవంబరు1,2తేదీల్లో అభ్యంతరాలు ప్రకటన, 3వ తేదీన అభ్యంతరాలు పరిష్కారం,అనంతరం 3వ తేదీనే ప్రాదేశిక నియోజకవర్గాల తుది ప్రకటన చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 3న నీటి పంపిణీ సంఘాలకు, ప్రాజెక్ట్ కమిటీలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 6నుండి 10వ తేదీ వరకు భూ యజమానుల జాబితా, ఓటర్ల జాబితాను ఆర్థరైజ్డ్ రెవెన్యూ అధికారుల ద్వారా తయారు చేయడం జరుగుతుందన్నారు. నవంబర్ 11, 12 తేదీల్లో ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, 13వ తేదీన అభ్యంతరాల పరిష్కారం, అదే రోజు ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా తుది ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటర్ల తుది జాబితాపై అభ్యంతరాలను నవంబర్ 14,15 తేదీల్లో సంబంధిత డివిజనల్ రెవిన్యూ అధికారులకు సమర్పించాల్సి ఉంటుందని, నవంబర్ 16,17 తేదీలలో అభ్యంతరాల పరిష్కారం ఉంటుందన్నారు. ఇంకా అభ్యంతరాలు ఉంటే కడా కమిషనర్ పరిధిలో నవంబర్ 18 నుండి 20 తేదీల మధ్య అభ్యంతరాల పరిష్కారం చేయడం జరుగుతుంది అన్నారు.నవంబర్ 20వ తేదీన నీటి వినియోగదారుల సంఘాలకు, నీటి పంపిణీ కమిటీలకు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు. నవంబరు 21 నుండి 23 తేదీల మధ్య అన్ని నీటి వినియోగదారులసంఘాల్లోని సభ్యులు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. నవంబరు 24 నుండి 26 తేదీల మధ్య నీటి పంపిణీ సంఘాలకు, నవంబర్ 27నుండి29 తేదీల మధ్య ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## జాబ్ మేళాలో 98 మంది ఎంపిక

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ప్రభుత్వ డిఎల్ టీసి ఐ టి.ఐ కళాశాల, ఏలూరు నందు 22 మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా కు 254 యువత హాజరు అయి 98 మంది వివిధ కంపెనీలలో ఉపాధి పొందినట్లు స్థానిక డి. యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి తెలిపారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనుల అంచనాలు సిద్ధం చేయాలి -ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ






**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు వెంటనే అంచనాలు వేసి తీర్మానాలు పంపాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనులు నరేగా కింద రూ.5కోట్ల70 లక్షలు నిధులు మంజూరయ్యాయి అన్నారు. పనులు సత్వరం చేపట్టేందుకు అంచనాలు సిద్ధంచేసి నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల వరదల కారణంగా 33 శాతం పైబడి నష్టం సంభవించిన రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 14 వేల 380 మంది రైతులు తమ ధాన్యం విక్రయించేందుకు నమోదు చేసుకున్నారని తెలిపారు. గుర్రపుడెక్క తొలగించేందుకు 20 కిలోమీటర్ల పరిధిలో రూ40 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఆరోగ్య ఆసరా కింద బాలింతల ఖాతాల్లో వారం రోజుల్లో రూ.5వేలు నగదు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు.

2017-19 సంవత్సరాల్లో పూర్తికాని ఇళ్ల నిర్మాణం చేసుకునేందుకు ప్రభుత్వం నిధులు ఇస్తున్నట్లు లబ్ధిదారులు సత్వరం పూర్తి చేసుకోవాలన్నారు. ఇటీవల మరణించిన కాకరవాడ సర్పంచ్ కాగిత రామారావుకు సమావేశం రెండు నిమిషాలు సంతాపం తెలిపింది. ఈ సమావేశంలో ఎంపీడీవో వై రామకృష్ణ , వైస్ ఎంపీపీ రాసూరి రాధ , ఎంపీటీసీలు , వివిధ గ్రామాల సర్పంచులు , గ్రామ కార్యదర్శులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం ఏర్పాటుకు సమీక్ష సమావేశం



పాలకొల్లు,మేజర్ న్యూస్: పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు నవంబర్ మూడో తేదీన కార్తీకమాసం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాట్లపై నర్సాపురం ఆర్డీవో దాసిరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అన్ని శాఖలు బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు, శ్రీనివాస డీలక్స్ రోడ్ లో యాత్రికులు వచ్చే బస్సులకు పార్కింగ్ సౌకర్యం కల్పించి, దైవ దర్శనానికి అనువుగా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని కోరారు, పారిశుద్ధ్య మెరుగుపరిచేలా ఏర్పాటు చూడాలని కార్యనిర్వహణ అధికారికి ఆదేశాలు జారీ చేశారు, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సుబ్బారావు మాట్లాడుతూ వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు రేపాక వారి సత్రం నందు స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటు చేస్తున్నాయని అలాగే, వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు, నెలరోజులపాటు జరిగే ఈ కార్తీకమాసంలో సోమవారం ఎక్కువ సమయం స్వామివారి దర్శనానికి గుడి తలుపులు తెరిచి ఉంటాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాలకొల్లు తహసిల్దార్ ఎద్ల దుర్గా కిషోర్, మున్సిపల్ కమిషనర్ బి. పార్ధసారథి, సబ్ ఇన్స్పెక్టర్ బాదం శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి వీరబ్రహ్మం, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ఏఎస్ఐలు ఏసుబాబు, మద్దాల శివాజీ దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు,

# దీపావళి బాణసంచా వ్యాపారులకు అవగాహన



కలిదిండి,మేజర్ న్యూస్: కలిదిండి మండలంలో తాసిల్దారు రామకృష్ణ,ఎస్ఐ వెంకటేశ్వరరావు, ఫైర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కలిసి మండలం తాసిల్దారు కార్యాలయంలో దీపావళి సందర్భంగా క్రాకర్స్ అమ్మేవారికి అవగాహన సదస్సు నిర్వహించారు.

మందుగుండు సామాగ్రి షాపుల వారికి పలు సూచనలు సలహాలు చేసినారు.

క్రాకర్స్ అమ్మే షాపుల మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలని, ప్రతి షాపు ఇనుప రేకులతో మాత్రమే నిర్మించాలని, షాపు పైన ఎలక్ట్రికల్ లైన్ లేకుండా చూసుకోవాలని ప్రతి షాపు వద్ద 200 లీటర్ల కెపాసిటీ గల రెండు డమ్ములు ఏర్పాటు చేసి ఒక డ్రమ్ములో నీటిని రెండవ డ్రమ్ములో ఇసుకను ఉంచాలని ఫైర్ ప్రికాశన్స్ పాటించాలని సూచించారు.

# ఛాంబర్స్ కళాశాలలో ఘనంగా ప్రపంచ గణాంక దినోత్సవం




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక బిఆర్ఆర్ ,జికెఆర్ చాంబర్స్ డిగ్రీ,పీజీ కళాశాలలో ప్రపంచ గణాంక దినోత్సవం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.నాగమణి ,స్టాటిస్టికల్ ఆఫీసర్, తహసిల్దార్ ఆఫీస్, వీరవాసరం పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిని సభకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధికి, నూతనఉత్పవానికి, దేశ ఆర్థిక పురోభివృద్ధికి, పారిశ్రామిక అభివృద్ధికి, గణాంకాలు ఎంతో అవసరమని, గణాంక శాస్త్రం చదివిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రభుత్వాలు మరియు అనేక సంస్థలు స్టాటస్టిక్స్ని అత్యధికంగా ప్రభుత్వ ప్రైవేటు సేవలను ఉపయోగించు కుంటున్నాయని ఆమె మాట్లాడారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు ముగింపుగా మాట్లాడుతూ సమకాలీన జాతీయ ప్రాముఖ్యత ఇతివృత్తంతో ప్రతి సంవత్సరం స్టాటిస్టిక్స్‌డే జరుపుకుంటారని గణాంకాల దినోత్సవం, 2024 థీమ్ "నిర్ణయం తీసుకోవడం కోసం డేటా వినియోగం".ఏదైనా రంగంలో సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం అనే భావన ముఖ్యమైనది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాటిస్టిక్స్ ఇంచార్జ్ దీప్తి, అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

# 20 మద్యం సీసాలు స్వాధీనం



**ముసునూరు,మేజర్‌న్యూస్:** ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేయడమైందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వైవిఎన్ఎస్ ఫణికుమార్ తెలిపారు. మంగళవారం ఏలూరు అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ వారి ఆదేశాల మేరకుఅసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వారి ఆదేశాలతో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో అనగాని సీతామహలక్ష్మి అనే మహిళ వద్ద నుండి అక్రమంగా కలిగి వున్న 20 ఎన్‌డిపిఎల్ మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని వ్యక్తిపై కేసు నమోదు చేయడమైనదని ఫణి కుమార్ తెలిపారు.

## అబుల్ కలాం ఆజాద్ జాతీయ పురస్కారాల కోసం దరఖాస్తులు

**ఏలూరు,మేజర్‌న్యూస్:**మౌలానాఅబుల్ కలాం ఆజాద్ జాతీయ పురస్కారాల కోసం దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా డైరెక్టర్ ఉర్దూ అకాడమీ,విజయవాడ వారు కోరి ఉన్నారు. కావున ఉర్దూ సాహిత్య వేత్తలు, స్కాలర్లు, కవులు, పాత్రికేయులు,పరిశోధన తదితర రంగాలలో సేవలు అందించిన ఆరుగురికి జీవితకాల సాఫల్య పురస్కారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఉర్దూ భాషఅభివృద్ధికి కృషి చేసిన వారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు, ఉర్దూలో అత్యున్నత శ్రేణిలో రాణించిన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి పురస్కారాలు అందచేయుచున్నారు. అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోరియున్నారు. వీరికి నవంబర్ 11వ తేదీన మౌలానా అబుల్ కలాం జయంతి రోజున అవార్డు ప్రధానము చేయుదుమని తెలియజేశారు. అర్హత కలిగిన వారు డైరెక్టర్ ఉర్దూ అకాడమీ, విజయవాడ వారికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్ కృపావరం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉమ్మడి పశ్చిమగోదావరి ఎఈవోగా ఏపూరి వానిల



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని ద్వారకాతిరుమల సచివాలయం 2లో వి ఏ ఓగా విధులు నిర్వహిస్తున్న ఏపూరి వానిలకి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థాయిలో ఏఈవోగా పదోన్నతి లభిం చింది.జిల్లా స్థాయిలో 30 మందికి పదోన్నతి కల్పించారు. పదోన్నతి సాధించిన వనిలకు గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ,మండల స్థాయి నాయకులు అధికారులు,వారి కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## మెయిన్ రోడ్‌లో వెలగని వీధి దీపాలు



పాలకొల్లు,మేజర్ న్యూస్: పాలకొల్లు మున్సిపల్ పరిధిలో గల మహాత్మా గాంధీ మెయిన్ రోడ్డు నందు పట్టణంలో అనేక చోట్ల వీధిలైట్లు వెలగడం లేదని ప్రజలు వాపోతు న్నారు. ప్రధానంగా బంగారు కొట్లు వద్ద లైట్లు వెలగకపోవడంతో వ్యాపార స్తులు ఆందోళన చెందుతున్నారు, ఇటీవల దొంగతనాలు అనేకం జరగడంతో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ లైట్లు లేకపోవడంతో భయాందోళన గురవుతున్నారు, కమిషనర్ స్పందించి ఎల్ఈడి వీధిలైట్లను వెలిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు వ్యాపారస్తులు కోరుతున్నారు,

# ఉపాధి హామీ పనులు ఎక్కువ చేపట్టి వలసలు నిరోధించాలి

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ పనులను లక్ష్యానికి మించి చేపట్టి, వలసల నిరోధానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉపాధి హామీ పనులపై డ్వామా అధికారులు, ఎంపీడీవోలతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ. జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి 42 లక్షల పని దినాలు కల్పన లక్ష్యంకాగా నేటి వరకు 30,48,005 పని దినాలను కల్పించి 72.57 శాతంతో రాష్ట్రంలో ఎనిమిదవ స్థానంలో నిలిచామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 42 లక్షల పని దినాలు లక్ష్యాన్ని 76 లక్షలుగా నిర్దేశించుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో అత్యధికంగా పాలకొల్లు మండలంలో 91.94 శాతం పని దినాలను కల్పించగా,అత్యల్పంగా వీరవాసరం మండలంలో 64.76శాతం పని దినాలను కల్పించడం జరిగిందన్నారు. పని దినాల కల్పనలో వెనుకబడిన మండలాలు మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పేదవర్గాలకు మరింత పని దినాలు కల్పన ద్వారా ఇతర దేశాలకు వలసలను నిరోధించవచ్చని, ఈ విధంగా ఆలోచన చేసి ఎక్కువ పని దినాలను కల్పించాలని సూచించారు. కొబ్బరి చెట్లులు, మామిడి చెట్లు చుట్టూ ట్రెంచ్ (గాడి త్రవ్వకం) పనులను ఉపాధి కూలీల ద్వారా చేపట్టాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని చేసుకోవాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి వంద రోజుల ఉపాధి లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. డిసిసి,ఎంసీసీ పనులు పెండెన్సీ ఎక్కువగా ఉందని వీటిని ఇంజనీరింగ్ అధికారులు త్వరితగతిన ముగించాలని ఆదేశించారు. ఒకవేళ కోర్టు కేసులు ఉంటే కోర్టు డబ్ల్యూ పి నెంబర్,నగదు పెండింగ్ ఉంటే ఎఫ్టీఓ నెంబరు, సాంకేతిక సమస్యలు ఉంటే అవన్నీ రిమార్క్స్ కాలంలో పొందుపరిచి డ్వామా పిడికి సమర్పించాలన్నారు.గతఆర్థికసంవత్సరాల్లో చేపట్టిన పనులు పూర్తిచేసేలా క్లోజర్ ఆఫ్ వర్క్స్ పై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో మంజూరైన 850 పశువుల షెడ్లకురూపొందించి ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలన్నారు. జాబ్‌కార్డుల అప్డేషన్ ప్రక్రియను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యానవన పంటల సాగుకు 15 మండలాల్లో 200 ఎకరాలలో ప్లాంటేషన్ చేపట్టాల్సి ఉండగా, 158 ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగింది అన్నారు. దినసరి కూలీ సగటున రూ.285లకు తగ్గకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి డా.కె.సిహెచ్ అప్పారావు,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బివివి నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి కె.ఎస్ఎస్ శ్రీనివాస్ రావు, జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి శ్యాంసుందర్, ఏపిడిలు పి.సుజాత ఎ వి.ప్రసాద్, ఎపిఒసిబి జె.కనకదుర్గ, ఎంపిడివోలు ఎన్ఆర్జి ఎస్ఏపిఒలు, ఈసిలు, డిటీలు, తదితరులు పాల్గొన్నారు.

# క్లాప్ డ్రైవర్‌ల జీతాలు ఇప్పించాలని వినతి

### - అధికారులతో మాట్లాడి సమస్యను పటిష్కరిస్తా
### - ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక పురపాలక సంఘం ప్రజారోగ్య విభాగంలో పని చేస్తున్న 35 మంది క్లాప్ వెహికెల్స్ క్లాప్ డ్రైవర్లకు జీతాలు ఇప్పించవలసిందిగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)కు భీమవరం మున్సిపల్ క్లాప్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. ఆగస్టు,సెప్టెంబరు, రెండు నెలల జీతాలు ఇవ్వలేదని, ఇప్పుడు 3వ నెల కూడా వస్తుందని,పెండింగులో ఉన్న మా జీతాలు ఇప్పించవలసిందిగా కోరుతున్నామని అన్నారు. ప్రస్తుతం విధులు నిలుపుదల చేశామని, మ సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. యూనియన్ సభ్యులు చెల్లబోయిన రంగారావు, సిహెచ్ కుమార్, రేవు వెంకట రమణ, కేతా శ్రీను తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కమీషనర్ వద్దకు వెళ్ళి మాకు జీతాలు లేని కారణంగా మేము ఇంటి అద్దెలు, కరెంటుబిల్లులు, చెల్లించ లేక పిల్లలతో కుటుంబ పోషణ జరుపుటకుచాలా ఇబ్బందులు పడుచున్నాము అని తెలియచేశారు.కమీషనర్ ప్రస్తుతం క్లాప్ వెహికల్స్కు మున్సిపాలిటీ ద్వారా తీసుకుని డ్రైవర్ల జీతాలు,వెహికల్స్‌కు ఆయిల్స్ వెహికల్ రిపేర్లు చేయించగలవారమని హామీ ఇచ్చారు. అయితే మాకు రావలసిన రెండునెలల పెండింగు జీతాలు యివ్వని కారణంగా అక్టోబరు నెల 10 వ తేదీ వరకూ మా విధులు నిర్వర్తించుచూ 11వ తేదీ నుండి మా విధులకు నిలుపుదల చేశాము. మరలా వెళ్ళి మున్సిపల్ కమీషనర్‌ని వెళ్ళి అడగగా మీరు విధులకు రాని కారణంగా మేము ఆఫీసు ద్వారా వేరే ప్రైవేటు ట్రాక్టర్లుతో పనిచేయుంచుచున్నాము. అని చెప్పారు. మీ డ్రైవర్లు మాకు అక్కర్లేదని తెలియచేశారు.

# ఔత్సాహిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు వేదిక ఇన్నో మాన్




**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఇన్నోమాన్ భవిష్యత్తు వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు ఒక కీలకమైన వేదిక అని మైక్రో లింక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ డైరెక్టర్ గోవిందరావు అన్నారు.సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో మేనేజ్మెంట్ విభాగం నిర్వహించిన స్థాయి మేనేజ్మెంట్‌మీట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మసీం మాట్లాడుతూ ఈ కార్యక్రమం వివిధ రకాలైన పోటీల ద్వారాఅభ్యర్థులకుమేనేజ్మెంట్లో అమూల్యమైన అనుభవాన్ని అందిస్తుందని,లోతైన ఆలోచనలు,బృందచర్చలు,వ్యూహాత్మక నిర్ణయాలు వంటిఅవసరమైన నైపుణ్యాలను పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు, ఆచరణాత్మకమైన అవగాహనలను పొందేందుకు ఇది చక్కటి అవకాశం అని తెలియజేశారు. ఆచార్య నన్నయ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ పి.విజయవాణి ఇన్నోమాన్ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ వాణి ఇన్నోమాన్ వంటి కార్యక్రమాలు విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందిస్తుంది అన్నారు. నేటి ఆధునిక వ్యాపార ధోరణులు, వాటిపై పట్టుసాధించడానికి అవసరమైన వ్యూహాలను తెలియజేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.మేనేజ్మెంట్ విభాగాధిపతి పి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అధ్యాపకురాలు హెప్సిబాదినులుఈకార్యక్రమాన్ని నిర్వహిం చారు. నిర్వాహకులను, అధ్యాపకులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ క్రిస్టియ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, పీజీ డైరెక్టర్ సుశీల అభినందించారు.

## బుచ్చిలేటి గూడెంలో తపన ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం





**టీ.నర్సాపురం,మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని కాల్నిడి శ్రీరాములు అన్నారు. టీ నర్సాపురం మండలంలోని బుచ్చిలేటి గూడెం గ్రామంలో మంగళవారం కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణ,పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందించటం, త్రాగునీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత మంచినీటి సరఫరా కోసం వాటర్ ట్యాంకుల ఏర్పాటు వంటివి 2008 నుండి తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, గ్రామంలో మూడు నెలపాటు ఉచితంగా నిర్వహించే కుట్టు శిక్షణ శిబిరాన్ని ప్రతి ఒక్క మహిళ వినియోగించుకోవాలని తపన ఫౌండేషన్ ప్రతినిధి గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జట్ల రాంబాబు, వేగేశ్న సత్రం రాజు,కురుసం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే నాయకర్



నర్సాపురం,మేజర్‌న్యూస్ : ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామములో గల రైతు సేవా కేంద్రం లో ధాన్యం కొలుగోలు కేంద్రను పౌరసరఫరాలశాఖ మంత్రినాదెండ్ల మనోహర్ మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ నర్సాపురం వ్యవసాయ శాఖ ఏ.డి, నరసాపురం, మొగల్తూరు అధికారులుపాల్గొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పండించే ధాన్యంలో 1/4 వ వంతు ధాన్యం ఉంగుటూరు మండలం నుండే ఉత్పత్తి అవుతుంది. ఈ కార్యక్రమం అనంతరం నరసాపురం,మోగల్తూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ల తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి,అక్కడ ధాన్యం పండించే మెళకువలను అడిగి తెలుసుకొని నరసాపురం నియోజికవర్గంలో గల పొలాలను కూడా అదేవిధముగా అభివృద్ధి చెందేలా చూడాలని అధికారులను నాదెండ్ల ఆదేశించారు.

## అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలి - కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో డెంగ్యూ జ్వరాలు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని సానిటరీ అధికారులు, వైద్య శాఖ సిబ్బంది జాగ్రత్తలు తీసుకొని వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కమీషనర్ ఛాంబర్ నందు సానిటరి సెక్రటరీలు ఎయన్‌యంలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూడెంగ్యూ ఇన్ఫెక్షన్ చికిత్సకు నిర్దిష్టమైన ఔషధం లేదు. మీకు డెంగ్యూ జ్వరం ఉందని మీరు అనుకుంటే, మీరు విశ్రాంతి తీసుకోవాలి, పుష్కలంగా ద్రవాలు త్రాగాలి. మీకు మూత్రవిసర్జన తగ్గడం,నోరు లేదా పెదవులు పొడిబారడం,నీరసం లేదా గందరగోళం, జలుబు లేదా చేతులు కాళ్లు బిగుసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అన్నారు. ఈకార్యక్రమంలోసానిటరి ఇంస్పెక్టర్ ప్రసాద్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి

### -ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రతీ ఒక్కరూ గర్వపడేవిధంగా జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం జిల్లా ఇంచార్జి మంత్రిగా తొలిసారి కలెక్టరేట్‌కి విచ్చేసిన సందర్భంగా జిల్లాకు చెందిన శాసనసభ్యులు, అధికారులు మంత్రికి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు.ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఒకే భావన, ఆలోచనలతో కలిసి సమిష్టిగా పనిచేసి, ప్రజలకు మరింత మెరుగైన సేవలందిద్దామన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా దృష్టి పెట్టాలన్నారు. పార్లమెంట్ సభ్యులు, జిల్లాపరిషత్ చైర్ పర్సన్,శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులకు ప్రజలు అందించే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎస్పీ కె. ప్రతాప్



శివ కిషోర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య , పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకటరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ప్రభృతులు ఉన్నారు. .

# పవన్ ఆశయ సాధనలో ఎమ్మెల్యే బొలిశెట్టి ముందుంటారు

### - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** సేవాభావం సిద్ధాంతాలు జనసేన సొంతమని అలాంటి సిద్ధాంతాలను పాటించడంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ముందున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం పెద్ద తాడేపల్లిగ్రామంలో ఇటీవలమృతిచెందిన తెలుగుదేశం, జనసేన కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థికసహాయం అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు .సేవా భావస్ఫూర్తితో ఏర్పడిన జనసేన సిద్ధాంతాలను అమలు చేస్తున్న శాసనసభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్‌ను ఆయన అభినందించారు. పసుమర్తి చందు కుటుంబానికి 5లక్షల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన ఆయన జనసేన నాయకుడు సత్యేంద్ర కుటుంబానికి 5లక్షల రూపాయలు మంత్రి నాదెండ్ల మనోహర్ చే అందజేశారు. దీనితోపాటు అప్పారావుపేట జనసేన కార్యకర్త మొగలి కార్తీక్ తండ్రికిరూ.1లక్ష 30 వేలు రూపాయలు మనోహర్ అందించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆస్తులు అమ్మియైనా ప్రజా సేవ చేస్తానని ప్రజాసేవ కోసం తాను సొంత ఆస్తులను అమ్ముకోవడానికి సైతం సిద్ధంగా ఉన్నానని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.



సిద్ధాంతాలు జనసేన సొంతమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయన ఆశయాల మేరకు సేవా గుణంతో ముందుకు వెళ్తామన్నారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి మనోహర్‌కి వ్యక్తిగతంగా 5లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుడు అనీల్ కుటుంబానికి సహాయం

**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** ఈ నెల 14న రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మండలంలోని రుద్రంకోట గ్రామానికి చెందిన గాదె అనిల్ కుమార్ కుటుంబానికి అగ్రి ఎంప్లాయిస్,డీలర్స్, డిస్ట్రిబ్యూటర్లు,మృతుడి స్నేహితులు కలిసి ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చి మంగళవారం మృతుడు కుటుంబ సభ్యులకు గ్రామస్తుల సమక్షంలో 1లక్షా 40 వేల నూట పదహారు రూపాయలను అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అనీల్ కుమార్ మృతి చెందాడు.దీంతో మృతుని కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గా గురించి తెలుసుకొని ఖమ్మం,భద్రాచలం అగ్రి అసో షియేషన్స్ ప్రవేటు ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈ సహాయం అందజేశారు. మృతుడు భార్య,



పిల్లలు,తల్లి దండ్రులు ఈ సహాయం అందజేసిన అగ్రీ ఉద్యోగులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### - విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన సీఐ వెంకటేశ్వరరావు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థులకు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసుల అమరవీరుల త్యాగాలను, పోలీసు డ్యూటీని గురించి వివరిస్తున్న ప్రత్యక్ష ప్రసారాన్ని టెలివిజన్ ద్వారా విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం సమాజం కోసం పనిచేస్తున్న ఏకైక డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని అన్నారు. స్వేచ్ఛ యువత భారతదేశం కోసం ఎందరో పోలీస్ వీరులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. వారి త్యాగాన్ని అందరూ స్మరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కొనియాడారు. అమరవీరులకు కొద్దిసేపు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ పి నవీన్ కుమార్, కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన వెంకన్న ఆలయం వద్ద పోలీసుల మాక్ డ్రిల్





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి అను కోని విపత్తులు ఎదురై ఉగ్రవాద లేదా ఇతర సంఘవిద్రో హసంస్థలు దాడులు జరిపినపుడు వాటిని సమర్ధవంతముగా తిప్పి కొట్టేవిధముగా చేయు మాక్ డ్రిల్ స్థానిక పోలీసులు, ఆక్టోపస్ వారు ఇతర అన్ని శాఖలతో కలిసి నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి నుండి తెల్లవారు జాము వరకు ఆక్టోపస్‌వారు,స్థానిక పోలీసులు,ఏఆర్ సిపిఎల్ పార్టీ అన్ని రాష్ట్రాల హెూల్డర్‌లతో కూడిన రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక, విద్యుత్ నీటి కార్మికులు ఈ "మాక్ డ్రిల్" నందు పాల్గొన్నారు. ద్వారక తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉగ్రవాద దాడులు పై మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. అధికారులు,సిబ్బందితో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్ అదనపు ఎస్పీ రాజ రెడ్డి ఆక్టోపస్,డి.ఎస్.పి ఎన్.వి రమణ, ఆక్టోపస్ భీమడోలు ఇన్స్పెక్టర్ యు జి విల్సన్,ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ బాబు, పోలీస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలిశెట్టిని పరామర్శించిన ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని కొప్పర్రు గ్రామానికి చెందిన జనసేన నియోజకవర్గనాయకులు, రాయల్ క్లబ్ కార్యదర్శి, షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పోలి శెట్టి గణేశ్వరరావు తండ్రి శ్రీరామమూర్తి ఇటీవల మృతి చెందా రు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ వారిని పరామర్శించి సంతాపం తెలిపారు. శ్రీరామ మూర్తి గతంలో సహకార సంఘ డైరెక్టర్ గా,సేవా కార్యక్రమాలు చేపట్టారు.90 ఏళ్లు పైబడిన ప్పటికీ ఎటువంటి అనారోగ్యము లేకుండా బాగా తిరిగే వారిని వారి మరణం తీరనిలోటని కుమారుడు గణేశ్వరరావు తెలిపారు. బుధవారంపెదకార్యం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## కుళాయి చెరువులో పసర్లెక్కిన నీరు - పట్టించుకోని అధికారులు

### - అన్ని శాఖలు బాధ్యతగా పనిచేయాలి - దాసిరాజు ఆర్డీవో



**నర్సాపురం,మేజర్ న్యూస్** :అధికవర్షాలు, అంటు వ్యాధులు, డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలు తున్నాయి. వాతావరణంలో మార్పుల వల్ల, పారిశుధ్య లోపం, త్రాగునీరులో శుభ్రత లేకపోవడం తదితర కారణాలవల్ల అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. జిల్లాస్థాయి ఉన్నతాధికారులు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని పదే పదే చెబుతున్నారు.

పట్టణంలోని ప్రజలందరికీ తాగునీరు సరఫరా చేసే కుళాయి చెరువులోని నీరు పసర్లెక్కింది. ప్రతిరోజు శానిటేషన్ ను పరిశీలిస్తున్న మున్సిపల్ అధికారులు తాగునీటి చెరువు పరిస్థితులను గమనించలేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

50శాతం వ్యాధులు తాగునీటి వల్లనే వస్తాయనేది అందరికీ తెలిసిందే. పసర్లెక్కిన ఆ చెరువు నీటిని చూస్తే ఎవరు ఆ నీటిని తాగలేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిని శుద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీకి రూ.48 లక్షల అదనపు ఆదాయం



భీమవరం,మేజర్ న్యూస్: దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ 48 లక్షల రూపాయల అదనపు ఆదాయాన్ని సంపాదించిందని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.ఆర్. వరప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా ప్రజా రవాణా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నుండి రాష్ట్రానికి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం రాను పోను 218 బస్సులను నడిపినట్లు చెప్పారు. ప్రయాణికులపై ఎటువంటి అదనపు చార్జీలు విధించకుండా, సాధారణ చార్జీలతోనే హైదరాబాద్ నుండి జిల్లాకు, అలాగే జిల్లా నుండి హైదరాబాద్‌కు బస్సులు నడిపి ప్రయాణికుల అవసరాలను తీర్చడంతో పాటు 48 లక్షల రూపాయల అదనపు ఆదాయాన్ని ఆర్జించినట్లు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా, నాలుగు ఆదివారాలు పంచారామ క్షేత్రదర్శని టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ ప్యాకేజీలో, ఆదివారం జిల్లాలోని డిపోల నుండి బయలుదేరి సోమవారం ఒక్కరోజులోనే అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. టూర్ ప్యాకేజీ టికెట్ రేట్లను పల్లెవెలుగు 720 రూపాయిలు, ఎక్స్‌ప్రెస్ 900 రూపాయలు, అల్ట్రా డీలక్స్ 1100 రూపాయలు, సూపర్ లగ్జరీ 1200 రూపాయలుగా నిర్ణయించినట్లు వివరించారు. శబరిమలై, శ్రీశైలం యాత్రలకు భక్తులకు అద్దె ప్రాతిపదికన అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను అందిస్తామని చెప్పారు. ఏ గ్రామం నుండి అయినా 30 లేదా 40 మంది భక్తులు ఉన్న యెడల వారి గ్రామం నుండి బస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం భీమవరంలో పాత బస్టాండ్ కు కొన్ని సర్వీసులను నడిపిస్తున్నట్లు చెప్పారు. నరసాపురం నుండి రాయచూర్‌కు నూతన సర్వీసు ప్రారంభించడానికి అనుమతి లభించిందని, నవంబర్ మొదటి వారంలో ఆ సర్వీసును ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్సనల్ ఆఫీసర్ ఎల్. గీతావాణి, భీమవరం డిపో మేనేజర్ పి ఎన్ వి ఎం సత్యనారాయణమూర్తి, నరసాపురం డిపో మేనేజర్ ఎస్. సుబ్బన్న రెడ్డి, తణుకు డిపో మేనేజర్ ఎస్. గిరిధర్ కుమార్, తాడేపల్లిగూడెం అసిస్టెంట్ మేనేజర్ (టీ ) ఏ డి ఎల్ సుధారాణి, జిల్లా అకౌంట్స్ ఆఫీసర్ ఎస్వీ రావు, షెడ్యూల్ సెల్ ఇంచార్జ్ ఆర్. బాలసుబ్రమణ్యం, పిఆర్ఓ రావి రవి కుమార్ పాల్గొన్నారు.

## బార్లు వద్దే బెల్ట్ షాపులు - 24 గంటలు అమ్మకాలు

**- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**





పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానికంగా ఉన్న అన్నిబార్ షాపుల వద్ద పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు మద్యం విక్రయాలు చేస్తున్నారు, నిబంధనల ప్రకారం సమయపాలన పాటించవల సిన వార్లను మూసిన తర్వాత అదే షాపు ఎదుట బెల్టు షాపులు లూజ్ కౌంటర్ పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు, ఉదయం కాఫీ టీ తాగాల్సిన సమయంలో అనేకమంది మద్యం ప్రియులు కూలీలు కార్మికులు మద్యం సేవించడానికి బారులు తీరుతున్నారు, ఈ విషయంపై అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖను, ఎస్బీబీ శాఖగా మార్చి అయోమయానికి గురి చేశారు, బార్లు పై రైడ్ చేయవలసిన అధికారులు మాకు సంబంధం లేదంటే మాకు లేదంటూ దాటవేశారు, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎక్సైజ్ శాఖను తిరిగి గాడిలో పెట్టారు ఇకనైనా ఈ బెల్ట్ షాపులపై నియంత్రణ చేస్తారేమోనని పలువురు కోరుతున్నారు,

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేయాలంటూ పోస్ట్ కార్డు ఉద్యమం



ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడిచినా కూడా సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదంటూ పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం హామీ అమలు చేయని కారణంగా ఏలూరు కొత్త బస్టాండ్‌లో బస్సు ప్రయాణికులను కలిసి వారి విన్నపాలను సీఎంని అడ్రస్ చేస్తూ పోస్ట్ కార్డులు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి మహిళల నుండి మంచి స్పందన లభించింది.

అందువలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ కర్ణాటకలో ఇచ్చిన హామీకి కట్టుబడి మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక రామ్మోహన్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ గౌడ్ రంగబాబు, దండుపాయిని చంద్రశేఖర్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్య శర్మ మీడియా సెల్ కోఆర్డినేటర్ యోహాను రాజు నగర కాంగ్రెస్ పార్టీ బాబు ప్రసాద్ వెంకటేశ్వరరావు కోసూరు చంద్రకాంతం దివ్య జ్యోతి సుంకర సుబ్బారావు తదితరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతి వృత్తిదారులకు సంక్షేమ పథకాలు చేపట్టాలి



ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు మాసాలు కావస్తున్న చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని ఏపీ చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కడుపు కన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర పిలుపు లో భాగంగా మంగళవారం చేతి వృత్తి దారుల సమైక్య ఏలూరు జిల్లా సమితి నాయకులు బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్ పుష్పలతకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర జనాభాలో 30శాతం వరకు ఉన్న చేతి వృత్తి దారులకు రాష్ట్ర బడ్జెట్లో 25 శాతం నిధులు కేటాయించాలని కన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా చేతి వృత్తుదారులకు 5 లక్షల తగ్గ కుండా 50శాతం సబ్సిడీతో రుణాల అందించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. 50 సంవత్సరాలు నిండిన చేతి వృత్తిదారుల లో అర్హత ఉన్న వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని ఆయన కోరారు. ఈడిని కలిసిన వారిలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు బల్ల కనకదుర్గారావు పాల్గొన్నారు.

## ఏలూరు ఆసుపత్రిలో గుర్తు తెలియని వృద్ధుడి మృతి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గత 2 నెలల క్రితం ఏలూరు 3వ పట్టణ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి స్పృహ కోల్పోయి ఉండగా 108 అంబులెన్స్‌లో స్థానికుల సమాచారం మేరకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఎవరైనా ఈ మృతుడి వివరాలు తెలిసి ఉంటే ఏలూరు జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు ఆర్ ఎం ఓ ను సంప్రదించాలని తెలిపారు.

## పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం

**- ట్రాఫిక్ సిఐ నారాయణ మూర్తి**



భీమవరం,మేజర్ న్యూస్: యువ చైతన్యమే చైతన్య భారత దేశమని, యువతపైనే నేటి దేశం ఆధారపడి ఉందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, నైతిక విలువలతో ముందుకు సాగాలని, పోలీస్ లతోపాటు పెద్దల పట్ల గౌరవంగా ఉండాలని ట్రాఫిక్ సిఐ నారాయణ మూర్తి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పోలీసులు ఎవరిపైనా కక్ష సాధింపుగా ఉండరని, ప్రజా రక్షణే ధ్యేయంగా ముందుకు వెళతామని సిఐ అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా అనురాధ మాట్లాడుతూ త్యాగాలు చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రజలందరి బాధ్యత అని,అనునిత్యం ప్రజ రక్షణలో పోలీసు సేవలు ఎనలేనివని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నిరంతరం ప్రజ రక్షణలో ఉంటూ విధి నిర్వహణలో బాధ్యతలు నిర్వర్తించే వారే పోలీసులే అని అన్నారు. అనంతరం విద్యార్థులతో కళాశాల నుంచి జెపి రోడ్డులోని గాంధీజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు మహేష్, ఏవో సురేష్ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మెంటే హరినాథ్ బాబు, పీజీ డైరెక్టర్ డాక్టర్ తోట రామూర్తి, ప్రిన్సిపల్ కే రాఘవ, నాచు శ్రీవల్లి,కే చాయ దేవి, కే జ్యోతి,పి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బొర్రంపాలెంపంచాయతీకార్యదర్శిగా పగడం నాగేశ్వరావు



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** టి.నర్సాపురం మండలంలోని బొర్రంపాలెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా పగడం నాగేశ్వ రావు మంగళవారంబాధ్యతలు స్వీకరించారు.జంగారెడ్డి గూడెం మండలంలోని లక్కవరం పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ నాగేశ్వరరావు బదిలీపై ఇక్కడకు రాగా, ఇక్కడ ఇప్పటి వరకు పని చేసిన శ్రీనివాస కృష్ణ బదిలీపై తూర్పుగోదావరి జిల్లా దొమ్మేరుకు బదిలీపై వెళ్లారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి మనోహర్





ఉంగుటూరు,మేజర్ న్యూస్: గత ప్రభుత్వం రైతాంగానికి రూ. 1674 కోట్లు ధాన్యం బకాయిలు పెట్టడమే కాకుండా రాష్ట్రం మీద రూ.11 లక్షల కోట్లు అప్పులు చేసిందని, జిల్లా ఇన్ చార్జి మంత్రి , రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.మంగళవారం ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు రైతు సేవాకేంద్రంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరుఎమ్మెల్యేచింతమనేని ప్రభాకరరావు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేబొలిశెట్టి శ్రీనివాస్,ఉంగుటూరు మాజీఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులకు గురిచేసినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి సహకారంతో బ్యాంకులను సంప్రదించి నెల రోజుల్లో రైతులకు రావాల్సిన బకాయిలను చెల్లించామన్నారు. రైస్ మిల్లు యాజమాన్యం తేమ శాతం ఎక్కువ అని సాకులు చెప్తూ, మిల్లర్లు ర్యాండమైజేషన్ పేరుతో వారికి కావాల్సిన మిల్లుకు ధాన్యాన్ని తరలించేలా చేయటంతో రైతులు అవస్థలు పడ్డారన్నారు. ప్రస్తుతం రైతులు తాము ఏ మిల్లుకు ధాన్యం తరలించాలనేది వారే ఎంపిక చేసుకునే అవకాశం కల్పించామన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ రైతులు ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కి అప్పగించిన 48 గంటల్లోనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నామని,ఇది ఒక గొప్ప పరిణామమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ.960 కోట్ల రైస్ మిల్లర్లకు బకాయిలు పెట్టి వారిని ఇబ్బందులు పాలు చేసిందన్నారు. ఇదే రైతు సహాయక కేంద్రాలు గత ప్రభుత్వంలో రూ.3,300 కోట్లు ఖర్చు పెట్టారని, అయితే ఏ కౌలు రైతుకైనా దీని వల్ల ఉపయోగం జరిగిందా అని ప్రశ్నించారు. కౌలు రైతు కోసం ఈ పంట నమోదులో ఎవరైతే సాగు చేస్తున్నారో అతను ఈ-పంటలో నమోదు చేసుకుని రైతు సేవాకేంద్రంలో అమ్మకం చేసేలా కూటమి ప్రభుత్వం తొలిసారిగా చర్యలు తీసుకుందన్నారు. ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తుందని, తద్వారా రైతాంగానికి అన్ని విధాలా మేలు చేకూరుస్తుందని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ పంట కాలంలో 5 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి రావచ్చని, అందులో 3 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయవచ్చునని అంచనా వేయడం జరిగిందన్నారు. జిల్లాలో 250 ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సేవాకేంద్రాల వద్ద అవసరమగు అన్ని సదుపాయాలు సాంకేతిక సిబ్బందితో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముందు చేబ్రోలు రైతు సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్,పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి.శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.రాజు, మైక్రోఇరిగేషన్ పివో ఎ.రవికుమార్, గ్రామ సర్పంచ్ రాధేలక్ష్మిసునీత, డిప్యూటీ కలెక్టర్ కమలాదేవి, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అందించిన 48 గంటల్లోగా రైతుల ఖాతాలోకి సొమ్ము

- నచ్చిన రైస్ మిల్లుకు ధాన్యం తరలించవచ్చు
- అవసరమైతే ఏప్రిల్, మొదటి వారం వరకు ధాన్యం సేకరణ
- మంత్రి పార్థసారథితో పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న ఇంచార్జి మంత్రి నాదెండ్ల



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను మద్దత్తు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ,జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి తో కలిసి పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ర్యాండమైజేషన్ పేరుతో ధాన్యం కొనుగోలులో రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఆనాటి సమస్యలను తెలుసుకుని, అవి పునరావృతం కాకుండా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరిస్తున్నామన్నారు. రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లులకు తమ ధాన్యాన్ని పంపవచ్చుని, ధాన్యం రైస్ మిల్లుకు చేరిన 48 గంటలలోగా రైతుల ఖాతాలో సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 300 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేశామని, అవసరమైతే ఏప్రిల్, మొదటి వారం వరకు ధాన్యం సేకరణ చేస్తామన్నారు. రాష్ట్రంలో 52 వేల 700 మెట్రిక్ టన్నుల పీడీఎస్ ధాన్యం అక్రమ రవాణాపై కేసులు నమోదు చేశామని,కాకినాడ పోర్ట్‌లో 27 వేల మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసి, అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేశామన్నారు.

దీపావళి తర్వాత అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేస్తామన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్, కోకో పంటలకు అనుకూలమైన వాతావరణం ఉందని, వాటిని మరింత ప్రోత్సహిస్తామన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగే విధంగా,ముఖ్యమంత్రి పాలనా దక్షతతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. ప్రజలు కోరుకునే విధంగా పాలన చేస్తున్నామన్నారు. పోలవరం నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా జిల్లా యంత్రాంగం తరపున మా వంతు సహకారం అందిస్తామన్నారు. ఏలూరు జిల్లా అద్భుత వనరులు కలిగిన జిల్లా అని, వనరులను సద్వినియోగం చేసుకుని జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. సంక్షేమం విషయంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఫలాలు అందేలాచర్యలుతీసుకున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. వరదలు,వర్షాల కారణంగా పంటల నష్ట నివారణకు ఒక ప్రణాళిక రూపొందించనున్నామని, జిల్లా అభివృద్ధికి చాలా ఆలోచనలు ఉన్నాయని అన్నారు. ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తామన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని,ఇందులో ఎలాంటి అవినీతి సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. మహిళలపై జరిగే అరాచకాలను సహించేది లేదని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు అందించిన ఘనవిజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. రైతాంగానికి,గ్రామీణ ప్రాంతాల వారికి మేలు చేకూరేలా పల్లె పండుగ కార్యక్రమాలు వ్యవస్థపై నమ్మకం కలిగేలా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఆదేశించా మన్నారు. అంకిత భావంతో పనిచేసి కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచుతామన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగే విధంగా,పాలనా దక్షతతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేగాన్ని మరింత పెంచేందుకు జిల్లా మంత్రి, ఇంచార్జి మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లాపరిషత్ చైర్ పర్సన్, ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు,ఎస్పీ,జేసీలతో ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా వ్యవహరించారని,ఏ పదవి అలంకరించిన అందుకు వన్నె తెచ్చిన వ్యక్తి నాదెండ్ల మనోహర్ అని కొనియాడారు. ఇన్చార్జి మంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. ఏలూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య ,పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్‌కుమార్, చిర్రి బాలరాజు,ప్రభృతులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లాలోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఇన్ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ను ఉమ్మడి ప.గో జిల్లా ఎన్జీవోస్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ కోరారు.మంగళవారం మంత్రితో సమావేశమైన ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఉద్యోగులు అనేక ఇక్కట్లను ఎదుర్కొన్నారని వాపోయారు. సమస్యల పరిష్కార దిశగా కూటమిప్రభుత్వం ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ కన్వీనర్ నెరుసు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వయో వృద్ధులను గౌరవంగా చూడాలి

**– డిఆర్ఓ డి.పుష్పమణి**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవంగా చూడాలని జిల్లా రెవెన్యూఅధికారి డి పుష్పమణి తెలిపారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వివారి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి మీటింగ్ హాల్లో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నలువైపుల నుంచి సుమారు 150 మంది వయోవృద్ధులు పాల్గొన్నారు.ఈసందర్భంగా డిఆర్ఓ డి.పుష్పమణి మాట్లాడుతూ తల్లితండ్రుల పోషణ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వయోవృద్ధులు ఆరోగ్య ఎప్పుడు కాపాడుకోవాలన్నారు .వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ఆర్డీవో కార్యాలయాల్లో దరఖాస్తుచేసుకోవచ్చున్నారు.వయోవృద్ధుల సమస్యలను,మెయింటినెన్స్ తదితర అంశాలను ఆర్డీవోలు చూస్తారన్నారు.సందర్భంగా 15మంది వయోవృద్ధులను వయోవృద్ధులను డిఆర్ఓ సత్కరించారు.అదే విధంగా వయోవృద్ధులకు నిర్వహించినఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

కార్యక్రమంలో అఖిల భారత సీనియర్ సిటిజన్ ఫెడరేషన్ ప్రసెడెంట్ యంపరాలనారాయణ మూర్తి, కార్యదర్శి కుక్కునూరి రామ చంద్రరావు,స్టేట్‌వైస్ పెసిడెంట్ సాగిరాజు జానకీరామ రాజు,శివరామకృష్ణ, డిఆర్డిఏ పిడి ఆర్ విజయరాజు ఎస్అబ్రహం సెట్‌వెల్ సియుకే ప్రభాకర్‌రావు విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమశాఖ అసిస్టెంట్‌డైరెక్టర్ బి.రామ్‌కుమార్, పలువురు వయోవృద్ధుల సంక్షేమ సంఘసభ్యులు,పాల్గొన్నారు.